తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
ఆదివారం
24 మార్చి 2024
పేజీలు : 08



Follow :




# సమస్త జీవకోటికి జలమే ప్రాణాధారం

- జల సంరక్షణకు అందరూ కృషి చేయాలి
- బలరామరాజు జనరల్ మేనేజర్

**ఎల్బీనగర్ , మార్చి23, (జనం సాక్షి) :** ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా ఇంకుడు గుంతల పునరుద్ధరణ కార్యక్రమాన్ని జలమండలి సేవ్ ఎర్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జలమండలి సహాయ సంచాలకులు ఇంకుడు గుంతల ప్రత్యేక అధికారి జాల సత్యనారాయణ డివిజన్ 10 జనరల్ మేనేజర్ బలరామరాజు డివిజన్ 20 జనరల్ మేనేజర్ శ్రీనివాసరెడ్డి డీజీఎం లు జె సరిత శ్రీను రావుల హరీష్ మేనేజర్స్ ప్రమోద్ కుమార్ రవీందర్ రెడ్డి ఎస్ ఓ ప్రసాద్ రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు విజయ ప్రతాప్ సేవ్ ఎర్త్ ఫౌండేషన్ ఫౌండర్ చైర్మన్ డాక్టర్ టి సురేందర్ కోఆర్డినేటర్స్ టి శివకృష్ణ ఎన్ జయ సూర్య ఆనంద్ రావు సద్దాం తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా డివిజన్ ఆఫీసులో గల ఇంకుడు గుంతను పునరుద్ధరించి ముఖ్య అతిథుల చేతుల మీదుగా ఇసుకను నింపడం జరిగింది ఈ సందర్భంగా బలరామరాజు మాట్లాడుతూ జలమండలి ఆధ్వర్యంలో నీటిని నగరవాసులకు సరిపడా సరఫరా చేస్తున్నప్పటికీ కర్ణాటక తమిళనాడు ఇతర ప్రాంతాలలో సంభవిస్తున్న నీటి ఎద్దడిని దృష్టిలో పెట్టుకొని ముందు జాగ్రత్త చర్యగా నీటిపై నీటి యొక్క ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు సహజ వనరు అయిన నీటిని మనం వృధా చేస్తే దానిని తిరిగి సృష్టించలేమన్నారు సమస్త జీవకోటికి జలమే జీవనాధారం కావున నీరు కలుషితం మిగితా 2లో

# తీసుకున్న డబ్బులు ఇవ్వలేదని బాధితున్ని చితకబాదిన ఘటన

- సోషల్ మీడియాలో వీడియో వైరల్
- కేసు నమోదు చేసిన పోలీసులు



**తాండూరు మార్చి 23 (జనంసాక్షి) :** తీసుకున్న డబ్బులకు వడ్డీ చెల్లించలేని ఓ వ్యక్తి పైదాడికి పాల్పడ్డాడు. చేతులు కట్టి తన్నడమే కాకుండా పిడిగుద్దులు గుద్దా డు. పైగా కుటుంబ సభ్యులతో వీడియో తీయించాడు. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దీంతో పోలీసులు కేసు నమోదు చేశారు.పట్టణ సిఐల మిగితా 2లో

# కబ్జాల మల్లారెడ్డి మాకొద్దు





## కాంగ్రెస్‌లోకి మల్లారెడ్డి వస్తే మేం ఉండలేం

- ఎమ్మెల్యే మల్లారెడ్డి వేదింపులను మరవలేం
- ఎట్టి పరిస్థితుల్లో కాంగ్రెస్‌లోకి రానివ్వద్దని వేడుకోలు
- భూ కబ్జాలను కాపాడుకోవడానికే ఎమ్మెల్యే ఎత్తుగడలని మండిపాటు
- అంతర్మదనంలో కార్యకర్తలు

**జవహర్ నగర్ మార్చి 23, జనంసాక్షి :** మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి వేదింపులను మరవలేమని ఆయనను ఎట్టి పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీలోకి తీసుకోబోనివ్వమని నాయకులు పట్టుపడుతున్నారు. గత కొన్ని రోజులుగా ఎమ్మెల్యే మల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీలోకి రావడానికి ఢిల్లీ వెళ్లి ప్రయత్నిండంపై కాంగ్రెస్ కార్యకర్తలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలపై కేసులు పెట్టించి చిత్రహింసలు చేసిన ఘటనలను మరిచిపోమని ఎట్టి పరిస్థితుల్లో కాంగ్రెస్ అధిష్టానం మల్లారెడ్డిని కాంగ్రెస్ పార్టీలోకి తీసుకోవద్దని ప్రత్యేక సమావేశాలు పెడుతున్నారు. మేడ్చల్ నియోజకవర్గంలో చెరువులు, కుంటలు, ప్రభుత్వ భూములను ఆక్రమించుకుని, విద్యా, వైద్యం పేరుతో కోట్ల రూపాయలను దోచుకున్నారని వాటన్నింటిని దాచుకోవడానికి మల్లారెడ్డి కుటిల ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. అధికారం ఎక్కడుంటే అక్కడే ఉండే ఎమ్మెల్యే అక్రమాలను బయటకు తీసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

**కష్టకాలంలో కాంగ్రెస్కు అండగా నిలబడ్డాం**

కాంగ్రెస్ పార్టీలోకి మంత్రి మల్లారెడ్డి వస్తున్నారని సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుండంతో కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీకి అండగా నిలబడ్డ కార్యకర్తలు అబద్రతాభావానికి గురువుతున్నారు. ఎక్కడ నలుగురు కార్యకర్తలు కలిసినా మల్లారెడ్డి కాంగ్రెస్లోకి వస్తాడట కదా..? అని ఒకరిని ఒకరు ప్రశ్నించుకుంటున్నారు. మల్లారెడ్డి అరాచకాలను, అవినీతిని అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలకు వివరిస్తేనే వందల కోట్ల రూపాలు ఖర్చు పెట్టిన మల్లారెడ్డి కేవలం 30వేల మెజార్టీతోనె గెలిచారని చర్చించుకుంటున్నారు. మల్లారెడ్డి వస్తే కాంగ్రెస్ పని ఖతమవుతుందని ఇక నిజమైన కార్యకర్తలు కాంగ్రెస్లో కొనసాగలేరని విచారం వక్తం చేస్తున్నారు. మిగితా 2లో

### మల్లారెడ్డి వస్తే మేం ఉండలేం..

కాంగ్రెస్ గెలుపుకోసం ప్రతీ కార్యకర్త కృషి చేశారని ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్‌కి వచ్చి మల్లారెడ్డి ఆయన అక్రమాలను కాపాడుకోవాలని నీచరాజకీయాలకు పూనుకుంటున్నాడని మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్తలు మండిపడుతున్నారు. ఇప్పటికే వందల ఎకరాల ప్రభుత్వ భూమిని ఆక్రమించి మల్లారెడ్డి, కళాశాలలు, ఆసుపత్రులు నిర్మించుకుని కోట్ల రూపాలయను దోచుకున్నారని ఆయన ఆస్తులను కాపాడుకోవడానికి ఇప్పుడు కొత్త నాటకాలు వేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# సికింద్రాబాద్ బిఆర్ఎస్ అభ్యర్థిగా పద్మారావు

**మాజీ డిప్యూటి స్పీకర్ పేరును ఖరారు చేసిన కెసిఆర్**

**ఇంకా తేలని భువనగిరి, నల్లగొండ, హైదరాబాద్**



**హైదరాబాద్, మార్చి23, (జనం సాక్షి) :** సికింద్రాబాద్ పార్లమెంట్ స్థానానికి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని ఖరారు చేసింది. పార్టీ సీనియర్ నేత పద్మారావు గౌడ్‌ను బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఎంపి అభ్యర్థిగా ఎంపిక చేశారు. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో శనివారం ఆయన పార్లమెంట్ నియోజకవర్గ నేతలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా నాయకులు అభిప్రాయం మేరకు సికింద్రాబాద్ అభ్యర్థిగా పద్మారావు పేరును ఖరారు చేశారు. ఇప్పటి వరకు 14 స్థానాలకు బీఆర్ఎస్ అభ్యర్థులను ప్రకటించింది. భువనగిరి, నల్గొండ, హైదరాబాద్ పార్లమెంట్ స్థానాలకు ఇంకా అభ్యర్థులను ప్రకటించాల్సి ఉన్నది. మొన్నటి ఎన్నికల్లో పద్మారావు గౌడ్ ఎమ్మెల్యేగా గెలిచారు. గతంలో డిప్యూటి స్పీకర్‌గా కూడ ఆపనిచేశారు. వివాద రహితుడిగా పేరుంది. తలసాని మిగితా 2లో

# ఈ నెల 27న 5కే రన్‌ను విజయవంతం చేయండి

## ఎన్నికల అధికారి ఆర్డీఓ శ్రీనివాస్ రావు



**తాండూరు మార్చి 23(జనంసాక్షి) :** రానున్నపార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఈనెల 27న నిర్వహిస్తున్న 5కే రన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎన్నికల అధికారి ఆర్డీఓ శ్రీనివాస్ రావు పేర్కొన్నారు. శనివారం ఆర్డీఓ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు 5కే రన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బుధవారం 27న ఉదయం 6 గంటలకు పట్టణంలోని ఇందిరా చౌరస్తా నుంచి సెయింట్ మార్క్స్ స్కూల్ వరకు 5కే రన్ కొనసాగు తుందన్నారు. ఎన్నికల్లో ప్రతి ఒక్కరు వందశాతం ఓటు హక్కు వినియోగించడంలో అవగాహ న కల్పించడంకోసమే 5కే రన్ ఉద్దేశమన్నారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థల సభ్యులు, యువతీ యువకులు, పట్టణ ప్రజలు, ప్రముఖులు హాజరై విజయవంతం చేయాలన్నారు.

# ఓటుహక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలి

## తాండూర్ మండల తహసిల్దార్ తారా సింగ్




**తాండూరు మార్చి 23(జనంసాక్షి) :** 85 సంవత్సరాలు పైబడిన సీనియర్ సిటిజన్ లు మరియు 40శాతం అంగవైకల్యం గల ఓటర్లు ఫారం-12(డి) ద్వారా హెూం ఓటింగ్ కు దరఖాస్తు చేసుకోవాలని తాండూర్ మండల, తహసిల్దార్ తారా సింగ్ పేర్కొన్నారు. శనివారంతాండూరు తహసిల్దార్ కార్యాలయంలో బూత్ లెవల్ అధికారులకు (బి.ఎల్.ఓ) ఎన్నికల కోడ్ పై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు సీనియర్ సిటిజన్ మరియు 40శాతం అంగవైకల్యం గల ఓటర్లకు హెూం ఓటింగ్కు అవకాశం ఉన్నందున సీనియర్ సిటిజన్ ఓటర్ల లిస్టు మరియు ఫారం 12(డి) దరఖాస్తులు బిఎల్ఓ లకు ఇవ్వడమైనది .సంబంధిత ఓటర్ల ఇంటికి వెళ్లి బిఎల్వోలు ఇట్టి దరఖాస్తు ఫారాలను అందజేయుటకు ఆదేశించారు .ఏప్రిల్ 1 నాటికి 18 సంవత్సరాలు నిండబోయే యువతీ యువకులందరూ నూతన ఓటుకై ఫారం -6 ద్వారా నూతన ఓటుకై దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తు చేయుటకు చివరి తేదీ ఏప్రిల్ 18 ,2024.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ విజయేందర్, గిర్ధావర్ బాల్ రాజ్ , రెవెన్యూ సిబ్బంది, బి.ఎల్.ఓలు పాల్గొన్నారు.



# ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి

- డాక్టర్లు ఎస్ డి ఎస్.రాజు, ప్రగతి తెన్నేటి
- ట్రినిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం..

**కీసర, మర్చి 23 (జనంసాక్షి) :** ప్రతీ ఒక్కరు ఆరోగ్యంగా ఉండేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్లు ఎస్ డి ఎస్.రాజు, ప్రగతి తెన్నేటిలు సూచిం చారు. కాప్రా సర్కిల్ వంపుగూడ కాలనీలో ని కమ్యూనిటీ హాల్‌లో దమ్మాయి గూడ ట్రినిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరానికి వంపుగూడ యూత్ ప్రెసిడెంట్ మణికంఠ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాన్ని కాలనీవాసులు సదివియో గం చేసుకోవాలన్నారు. ఈ శిబిరంలో 120 మంది బాధితులకు వైద్య పరీక్షలు నిర్వహించి, మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్లు పలు సూచనలు చేసి, ఇమ్యూనైజేషన్, పరిశుభ్రత పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ట్రినిటీ హాస్పటల్ మేనేజ్మెం ట్ అమృత రాజ్, ఎలిజబెత్ సిబ్బంది పాల్గొన్నారు.

# విశ్వకర్మలు జగత్తుకు సృష్టికర్తలు

## ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి



**తాండూరు మార్చి 23(జనంసాక్షి) :** విశ్వకర్మలు జగత్తుకు సృష్టికర్తలని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం తాండూర్ విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డికి బ్రహ్మంగారి గుట్ట దగ్గర సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశం లో ఎమ్మెల్యే మాట్లాడుతూ విశ్వకర్మ సంఘం సభ్యులు ఎన్నికల్లో నాకు కొండంత ధైర్యంగా ఉన్నారు.విశ్వకర్మ కులస్తులు జగత్తుకు సృష్టి కర్తలుగా చెప్పవచ్చని అన్నారు.టెక్నాలజీ ఎంత పెరిగినా విశ్వకర్మలు చేసే పని ఏదైతే ఉందో దానికి ఉండే గుర్తింపు ప్రత్యేకమైనది.గతంలో నిర్మించిన దేవాలయాలు, కోటాల నిర్మాణం లో విశ్వకర్మ లు చెక్కిన కళా నైపుణ్యం గొప్పదైనది. బ్రహ్మంగారి గుట్టకు అవసరమైన మౌలిక సదుపాయాల ఏర్పాటు తో ప్రభుత్వం తరుపున అలాగే సొంతంగా కూడా సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు.త్వరలో తాండూర్ లో టాటా కన్సల్టెన్సీ సంస్థ ద్వారా స్కిల్ డెవలప్మెంట్ ఏర్పాటు చేస్తున్నట్లుగా తెలిపారు.ఇందులో విశ్వకర్మ సంఘం వారికి కూడా ప్రాధాన్యత ఉంటుందని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే మనోహర్ రెడ్డికి గజమాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్ర మంలో విశ్వ కర్మ సంఘం నాయకులు, స్థానిక నాయకులు, కౌన్సిల ర్లు మరియు పలు గ్రామాల విశ్వకర్మ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# మల్కాజ్‌గిరి ఎంపీ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీదే విజయం

- మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి వజ్రేష్ యాదవ్



**శామీర్ పేట్ (జనంసాక్షి):** రాబోయే ఎన్నికల్లో మల్కాజ్‌గిరి ఎంపీ సీటు ను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. శనివారం తుంకుంట మున్సిపాలిటీ లోని మొగుళ్ళ వెంకట్ రెడ్డి ఫంక్షన్ హాలులో ముఖ్య నాయకుల సమావేశానికి ముఖ్య అతిధిగా మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జి వజ్రేష్ యాదవ్ విచ్చేసి మాట్లాడారు. రాబోయే మల్కాజ్గిరి ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 50 వేల మెజారిటీ తో విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు.బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డి కబ్జాకోరుడని అన్నారు. ప్రభుత్వ చెరువులు, కుంటలను కబ్జా చేశాడని, మల్లారెడ్డి అవినీతిని బయట పెడ్తామని హెచ్చరించారు. ఆదివారం మేడ్చల్ నియోజకవర్గం తుంకుంట లో జరగబోయే కాంగ్రెస్ పార్టీ విస్తృతస్తాయి సమావేశం విజయవంతం చేయ్యాలని కోరుతూ శనివారం రోజు తుంకుంట మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో మొగుళ్ళ వెంకట్ రాంరెడ్డి గార్డెన్స్ లో విలేకరుల సమావేశంలో తెలిపారు.ఈ కార్యక్రమం లో నాయకులు వై. శంకర్ గౌడ్, నర్సింలు యాదవ్, అశోక్,మహేందర్ యాదవ్, ముజీబ్, శ్రీనివాస్ రెడ్డి, శంకర్ గౌడ్, నాగేష్ యాదవ్, రాంచందర్ యాదవ్ ,బాలేష్, ఆంజనేయులు, పాల్గొన్నారు.

# సికింద్రాబాద్ బిఆర్ఎస్ అభ్యర్థిగా పద్మారావు

కుటుంబం నుంచి ఎవరు కూడా ముందుకు రాకపోవడంతో పద్మారావును ఎంపిక చేయాల్సి వచ్చింది. ఇకపోతే ఇప్పటికే నాగర్‌కర్నూల్ నుంచి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, మెదక్ నుంచి వెంకట్రామిరెడ్డి, మహబూబ్‌నగర్ నుంచి మన్నె శ్రీనివాస్ రెడ్డి, కరీంనగర్ నుంచి వినోద్ కుమార్, పెద్దపల్లి నుంచి కొప్పుల ఈశ్వర్, జహీరాబాద్ నుంచి గాలి అనిల్ కుమార్, ఖమ్మం నుంచి నామా నాగేశ్వర్ రావు, చేవెళ్ల నుంచి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్, మహబూబాబాద్ నుంచి మాలోత్ కవిత, మల్కాజ్‌గిరి నుంచి రాగిడి లక్ష్మారెడ్డి, ఆదిలాబాద్ నుంచి ఆత్రం సక్కు, నిజామాబాద్ నుంచి బాజిరెడ్డి గోవర్ధన్, వరంగల్ నుంచి కడియం కావ్య పోటీ చేయనున్నారు. పలువురు ఎంపిలు ఇప్పటికే పార్టీలు మారారు. దీంతో బిఆర్ఎస్ నుంచి పోటీ చేయడానికి ఎవరు కూడా ముందుకు రాలేదు.

# తీసుకున్న డబ్బులు ఇవ్వలేదని బాధితున్ని చితకబాదిన ఘటన

సంతోష్ కుమార్‌తెలిపిన వివరాల ప్రకారం తాండూరు పట్టణం రాజీవ్ కాలనీకి చెందిన ఆటో డ్రైవర్ బాలయ్య తాండూరు పట్టణం గాంధీనగర్ కు చెందిన మ్యాదరి రవి అనే వ్యక్తి వద్ద గత నెల 25.2.2024న రూ.5వేలు అప్పు తీసుకున్నాడు. దీనికి నెలకు రూ.500ల వడ్డీ కావడంతో మూడు నెలలకు రూ.6,500లు అయ్యింది.తీసుకున్న డబ్బు, వడ్డీ ఇవ్వడం లేదని శుక్రవారం రవి బాలయ్యను ఇంటికి తీసుకవచ్చి చితక బాదాడు. ఈ దాడిని వీడియో తీయించాడు. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. అనంతరం బాధితుడు పట్టణ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు సీఐ సంతోష్ కుమార్ తెలిపారు.

# కబ్జాల మల్లారెడ్డి మాకొద్దు

**ఆయోమయంలో కార్యకర్తలు ..**

రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్న మేడ్చల్ నియోజకవర్గంలో కార్యకర్తలు అయోమయంలో ఉన్నారు. ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ నాయకులు ఎన్నో పోరాటాలు చేసి స్థానికంగా నిలబడి అప్పటి మంత్రి మల్లారెడ్డిని తట్టుకుని నిలబడ్డారు. ప్రస్తుత ఎమ్మెల్యే మల్లారెడ్డిని కాంగ్రెస్‌లోకి తీసుకుంటే స్థానిక నాయకులు, కార్యకర్తలకు తీవ్ర అన్యాయం జరగుతుందని వాపోతున్నారు. అధికారంలో ఉన్నప్పుడు కేసులు పెట్టి బయపట్టించారని, ఇప్పుడు అధికారంలోకి వచ్చిన తర్వాత మళ్లీ కాంగ్రెస్ కండువా కప్పుకుని కష్టపడ్డ కాంగ్రెస్ నాయకులను అన్యాయం చేయాలని కుట్ర చేస్తున్నట్లు శనివారం నిర్వహించిన సమావేశంలో కాంగ్రెస్ కార్యర్తలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పునరాలోచన చేసి మల్లారెడ్డిని ఎట్టి పరిస్థితుల్లో కాంగ్రెస్‌లోకి తీసుకోవద్దని వేడుకుంటున్నారు. మల్లారెడ్డిని కాంగ్రెస్‌లోకి తీసుకుంటే ప్రజలే తిరగబడతారని మళ్లీ కాంగ్రెస్‌కు గడ్డు పరిస్థితి నెలకొటుందని స్థానిక కార్యకర్తలు ఆందోళన చెందుతున్నారు.

# సమస్త జీవకోటికి జలమే ప్రాణాధారం

కాకుండా వృధా కాకుండా ప్రతి ఒక్కరూ కృషి ఇంకుడు గుంతల ప్రత్యేక అధికారి జాల సత్యనారాయణ మాట్లాడుతూ రోజురోజుకు బోర్వెల్స్ సంఖ్య పెరగటం వల్ల భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయన్నారు భూగర్భ జలాల పెంపు కోసం ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టి దానిని క్రమం తప్పకుండా సీజనల్ వారిగా నిర్వహణ బాధ్యతలను చేపట్టి వర్షపు నీటిని ఒడిసిపెట్టి ఇంకుడు గుంతలలో ఇంకించినట్లయితే భూగర్భ జలాలు పెరిగే అవకాశం ఉందన్నారు ఇంకుడు గుంతల నిర్మాణం కోసం కావలసిన సలహాలు సూచనల కోసం తమను 9989985102 నెంబర్లు సంప్రదించవచ్చు అన్నారు లేదా సేవ్ ఎర్త్ ఫౌండేషన్ వారి మొబైల్ నెంబర్ 9848330225 లో సంప్రదించవచ్చు అన్నారు. సేవ్ వాటర్ సేవ్ లైఫ్ నిర్మిద్దాం నిర్మిద్దాం ఇంకుడు గుంతలు నిర్మిద్దాం, వర్షపు నీటిని వర్సి పడదాం భూగర్భ జలాలు పెంచుదాం. జల సంరక్షణకు కృషి చేద్దాం అంటూ నినాదిస్తూ ర్యాలీ నిర్వహించడం జరిగింది. అదే విధంగా బ్రోచర్స్ కరపత్రములను ఆవిష్కరించి పంపిణీ చేసే కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది.

## శనీశ్వరుని సేవలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి

# భట్టి విక్రమార్క సతీమణి నందిని

### శనీశ్వరుని కృపతోనే నా భర్త ఉప ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగారు



**మోమిన్ పేట మార్చి 23 (జనం సాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్ర మార్క సతీమణి నందిని శని త్రయోదశి పురస్కరి ంచుకొని శనై రునికిప్రత్యేక పూజలు తైలాభిషేకా లు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎంకతల గ్రామంలో వెలిసిన శనీ శ్వరునికి ప్రతీ ఏడాదివచ్చే శని త్రయోదశి శని అమావాస్య లకుప్రత్యేకంగా తైలాభిషేకం పూజలు నిర్వహించి వెళ్లడం నాకు ఆనవాయితీగా ఉందన్నారు మా భర్త బట్టివిక్రమార్క ఉప ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగారని ఆమె అన్నారు. శనీశ్వరుని ఆశీర్వాదం ఎల్లవేళలా మాపైన ఉంటే రాజకీయంగా మరింత ఉన్నత స్థానానికి వెళ్లేఅవకాశం ఉందన్నారు .త్రయోదశి సందర్భంగా చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శని త్రయోదశి శనివారం ఉదయం 7:45 వరకు ఉండడం వల్ల భక్తులు దూర ప్రాంతాల నుండి వచ్చిఉదయం నాలుగు గంటల నుండి ప్రత్యేక పూజలు నిర్వహించి శనైశ్వరునికృపకు పాత్రులు అయ్యారు. ఆలయముకు వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్నదానము తాగునీటి వసతిని కల్పించనైనదని ఆలయ ఈవో నరేందర్ ఆలయ కమిటీ చైర్మన్ మైపాల్ రెడ్డి తెలిపారు.

# రైతులు సకాలంలో రుణాలు చెల్లించి తిరిగి రుణాలు పొందాలి



**శంషాబాద్, మార్చి 23 (జనంసాక్షి) :** శంషాబాద్ మండల పరిధిలోని మల్కారం వ్యవసాయ సహకార సంఘం సర్వ సభ సమావేశం శనివారం సొసైటీ చైర్మన్ బుర్కుంట సతీష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. సర్వసభ సమావేశంలో సహకార సంఘం రైతులు పాల్గొన్నారు. సొసైటీ చైర్మెన్ మాట్లాడుతూ వ్యవసాయ సహకార సంఘంలో రుణాలు పొందిన రైతులు సకాలంలో తిరిగి చెల్లించినట్లయితే మరల రుణాలు పొందే అర్హత పొందుతారు అన్నారు. రైతుల అవసరలదృష్ట మల్కారం వ్యవసాయ సహకార సంఘంలో స్వల్ప కాలిక, మధ్యకాలిక , దీర్ఘకాలిక రుణాల తో పాటు బంగారు ఆభరణాలపై రుణాలు రసాయనాక ఎరువులు క్రిమిసంహారక మందులతో పాటు బ్యాంకింగ్ సౌకర్యం మరియు లాకర్ సదుపాయం కలదు అని రైతులకు తెలియజేశారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తమ పంటలను పండిస్తూ లాభాల బాట పట్టాలన్నారు. వ్యవసాయం దండగ కాదు పండుగల నిర్వహించాలన్నారు. ప్రభుత్వం అందించిన తోడుపడుతూ రైతుల సహకారంతో మల్కారం వ్యవసాయ సహకార సంఘం టర్న్ అవర్ 19 కోట్లు చేరిందన్నారు. వ్యవసాయ సహకార సంఘానికి సహకరిస్తున్న సహకార సంఘం సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. సర్వసభ సమావేశంలో రవి కాంత్ రెడ్డి, లక్ష్మీ కృష్ణారెడ్డి, శంకరయ్య, సొసైటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఏఐసీసీ కార్యదర్శి దీపదాస్ మున్షీని కలిసిన చల్లా

**మహేశ్వరం, మార్చి 23 (జనంసాక్షి) :** గాంధీభవన్ కార్యాలయంలో ఏఐసీసీ కార్యదర్శి దీపదాస్ మున్షీని, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకరన్నని కలిశారు. ఇటీవల చల్లా నర్సింహా రెడ్డి పట్టణ మౌలిక సదుపాయాల ఆర్థిక సంస్థ చైర్మన్ గా నియమించిన సందర్భంగా ఏఐసీసీ కార్యదర్శి దీపదాస్ మున్షీకి శాలువా కప్పి సన్మానించారు. అనంతరం పుష్పగుచ్ఛం అందజేసి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ చల్లా కవిత బాల్ రెడ్డి, కార్పొరేటర్ సిద్దల మౌనిక శ్రీశైలం, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కర్మంఘాట్ హనుమాన్ టెంపుల్ మాజీ డైరెక్టర్ వెంకటేష్ గౌడ్, సులోచనమ్మ, విజయ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, సుభాష్ రెడ్డి పాల్గొన్నారు.

# కొలెస్ట్రాల్ కి సఫాయా కా స్పెషలిస్ట్

## కొత్త ప్రచారాన్ని ప్రారంభించిన ఫ్రీడమ్ రైస్ బ్రాన్ ఆయిల్

Freedom Rice Bran Oil

**హైదరాబాద్ (జనంసాక్షి) :** ఈ ప్రచారం గుండె ఆరోగ్యంపై దృష్టి పెడుతుంది, నరాల్లో కొలెస్ట్రాల్ చేరడం తగ్గించడానికి రైస్ బ్రాన్ ఆయిల్ ఉపయోగించడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి వినియోగదారులకు అవగాహన కల్పిస్తుంది. జెమిని ఎడిబుల్స్, ఫ్యాట్స్ ఇండియా లిమిటెడ్, తమ ఫ్రీడమ్ రైస్ బ్రాన్ ఆయిల్పై 'కొలెస్ట్రాల్ కి సఫాయి కా స్పెషలిస్ట్' పేరుతో ప్రభావవంతమైన ప్రచారాన్ని ప్రారంభించింది. లోపల నుండి కొలెస్ట్రాల్ను తొలగించటంలో సహాయపడే రైస్ బ్రాన్ ఆయిల్ను స్వీకరించేలా వ్యక్తులకు అవగాహన కల్పించడానికి ఇది వారి కొనసాగుతున్న ప్రచార సిరీస్ 'రైస్ బ్రాన్ ఆయిల్ కరే అందర్ సే సఫాయ్' (రైస్ బ్రాన్ ఆయిల్ లోపల నుండి శుభ్రపరుస్తుంది)లో రెండవ ప్రకటన. ఫ్రీడమ్ రైస్ బ్రాన్ ఆయిల్లో 10,000 పార్ట్స్ పర్ మిలియన్ ఒరిజినల్తో పాటు సహజ యాంటీ ఆక్సిడెంట్లు అయిన టోకోఫెరోల్, టోకోట్రినాల్స్ వంటి పదార్థాలు ఉన్నందున ప్రతిరోజూ వంట కోసం ఫ్రీడమ్ రైస్ బ్రాన్ ఆయిల్ని ఉపయోగించడం ప్రాముఖ్యత గురించి ప్రజలకు తెలియజేయడం ఈ ప్రచారం లక్ష్యం.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం





**శంషాబాద్, మార్చి 23 (జనంసాక్షి) :** ఆగి ఉన్న ఆటోను లారీ ఢీ కొట్టిన ఘటనలో ఒక వ్యక్తి మరణించగా మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. ఈఘటన శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం జరిగింది. స్టేషన్ హౌస్ ఆఫీసర్ నరేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. కర్ణాటక కు చెందిన ఒక లారీ శంషాబాద్ వైపు నుంచి షాద్ నగర్ వైపు వెళ్తుండగా పెద్ద షాపూర్ జాతీయ రహదారి 44పై లారీ కెఏ 10ఏ 7201 డ్రైవర్ తన వాహనంను ఆటో టిఎస్ 10 యుడి 2206ను వేగంగా ఢీకొట్టాడు. బస్టాప్ లో ఉన్న ముగ్గురు వ్యక్తు లను ఢీకొట్టడంతో కళ్లెం బాల్ రెడ్డి ( 52 ) అనే వ్యక్తి తలకు బలమైన గాయం అయి అక్కడికక్కడే చనిపోయినాడు. మృతుడు జూకల్ గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు. మిగతా ఇద్దరు మహిళలు ఎద్దుల మాధవి (39 ), జిల్లా పద్మమ్మ,( 68) తో పాటు ఆటో డ్రైవర్ వెంకటేష్ కు రక్త గాయాలు అయినాయి. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియాకు తరలించారు. గాయాలైన వారిని ఆసుపత్రికి తరలించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు

# ఘనంగా చిన్నారుల స్నాతకోత్సవం



**మేడిపల్లి (జనంసాక్షి) :** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఎస్విఎం హోటల్లో హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ వారి “అన్యువల్ డే/గ్రాడ్యుయేషన్ డే సెలబ్రేషన్స్” చిన్నారుల స్నాతకోత్సవం ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిలుగా మేయర్ జక్క వెంకట్ రెడ్డి, కార్పొరేటర్ ఏంపల్ల అనంత రెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. మేయర్ మాట్లాడుతూ.. క్రమశిక్షణతో కూడిన విద్య విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేర్చుతుందని అన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చెప్పిన సూచనలు పాటిస్తూ క్రమశిక్షణగా విద్యాభ్యాసన చేయాలని సూచించారు. తద్వారానే విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదుగుతారని కాబట్టి తల్లిదండ్రులు పిల్లలను గమనిస్తూ వారికి కావాల్సిన ప్రోత్సాహకం గురువులతో పాటు తల్లిదండ్రులు అందిస్తూ విద్యార్థులను ముందుకు నడిపించాల్సిన బాధ్యత ఉందని అన్నారు.అనంతరం పాఠశాల విద్యార్థి విద్యార్థుల కళ ప్రదర్శనలు డాన్సులు నృత్యాలు వీక్షకులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు నిర్మల పాఠశాల ఎం.డి సతీష్ రెడ్డి, ప్రిన్సిపాల్ స్వప్న సింగ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# 108 కలశాలతో శ్రీ శ్రీనివాసునికి అభిషేకం



**హైదరాబాద్, మార్చి 23 (జనంసాక్షి) :** పద్మభూషణ్ మరియు భాగవత అపర అవతారం సమతామూర్తి స్ఫూర్తి ప్రదాత శ్రీ శ్రీ శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి వారి ప్రత్యక్ష పర్యవేక్షణలో 108 పంచామృత కలశాలతో శ్రీ శ్రీనివాసునికి అత్యంత వైభవంగా కలశాభిషేకం జరిగినది. అపోలో ఆసుపత్రిలో కొలువై వున్న ఆనందవల్లి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారి దేవస్థానం నందు జరుగుచున్న తృతీయ పుష్కరోత్సవం, 36వ వార్షికోత్సవ మహోత్సవం సందర్భంగా శ్రీనివాసునికి 108 కలశాలతో అభిషేకం జరిగింది. మంగళ వాయిద్యాల నడుమ శ్రీనివాసుని అభిషేకం కార్యక్రమాన్ని పద్మవిభూషణ్, అపోలో హాస్పిటల్స్ గ్రూప్ చైర్మన్ డాక్టర్ ప్రతాప్ సి రెడ్డి దంపతులు తిలకించి ఆనందంతో తన్మయం చెందారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా అపోలో హాస్పిటల్స్ గ్రూప్ వైస్ చైర్ పర్సన్ ప్రీతారెడ్డి, అపోలో హాస్పిటల్స్ గ్రూప్ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్ పర్సన్ శోభన కామినేని, అపోలో హాస్పిటల్స్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సునీతారెడ్డి, అపోలో హాస్పిటల్స్ గ్రూప్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సంగీతారెడ్డి పాలుపంచుకున్నారు. ప్రముఖ సినీ నిర్మాత దిల్ రాజు, భక్తులు పాల్గొన్నారు.



# రోగుల సహాయకులకు అన్నదానం

**హైదరాబాద్ (జనంసాక్షి) :** టీఎన్జీఓస్ యూనియన్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు మరియు అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ ఎస్.ఎం.హుస్సేని (ముజీబ్) గారి ఆధ్వర్యంలో ఈరోజు మెహదీ నవాబ్ జంగ్ క్యాన్సర్ ఆసుపత్రి ఆవరణలో సుమారు 600 మంది రోగుల సహాయకులకు అన్నదాన కార్యక్రమం చేశారు. తన తల్లిదండ్రుల పేరు మీద చేస్తున్న కార్యక్రమాలు చాలా తక్కువ.. భగవంతుడు తనకు ఇచ్చిన దాంట్లో నిరుపేదలకు సహాయం చేయడం తన తల్లిదండ్రుల కోరిక అని ఈ సందర్భంగా తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా సభ్యులు కే.ఆర్.రాజ్ కుమార్, కుర్రాడి శ్రీనివాస్, బుల్లిగిద్ద శంకర్, మొహమ్మద్ అబ్దుల్ వహీద్, ముస్తఫా షరీఫ్, హబీబ్ చవుస్, ముస్తఫా(గిడ్డు) పాల్గొన్నారు.

# వాహనాల తనిఖీ తహశీల్దార్ వై.వెంకటేష్



**బషీరాబాద్, మార్చి 23 (జనంసాక్షి) :** లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో బషీరాబాద్ తహశీల్దార్ వై. వెంకటేష్ కర్ణాటక రాష్ట్రం, తెలంగాణ రాష్ట్ర సరిహద్దులలో ఉన్న ఇందర్ చెడ్ గ్రామం వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్టు ను పరిశీలించి వాహనాలను తనిఖీ చేశారు.వాహనాల రాకపోకలపై పకడ్బందీగా నిఘా పెట్టాలని పోలీస్ సిబ్బందికి సూచనలు చేశారు.

# ప్రత్యేక పూజలు నిర్వహించిన కార్పొరేటర్లు



**ఎల్బీనగర్, మార్చి 23 (జనంసాక్షి) :** ఎల్బీనగర్ నియోజకవర్గం లోని హస్తినాపురం డివిజన్ డిఫెన్స్ కాలనీ నందు ఉన్నటువంటి శ్రీ హరి హర క్షేత్ర అయ్యప్ప స్వామి దేవాలయం పుష్కర బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి బి ఎన్ రెడ్డి కార్పొరేటర్ లచ్చి రెడ్డి , మల్కాజ్గిరి పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ బండారి భాస్కర్ , జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి పారంద మహేష్, బీజేపీ సీనియర్ నాయకులు ఎర్రవెలి సత్యనారాయణ తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**దోమ మార్చ్ 23(జనం సాక్షి) :** నేడు దోమ మండలంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని విద్యుత్ ఏఈ కిషోర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దిర్సంపల్లి, గుండాల సబ్‌స్టేషన్లో సబ్‌స్టేషన్ల మరమ్మత్తు కారణంగా ఆయా గ్రామాల ప్రజలకు, రైతులకు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు. కావున రైతులు, గృహిణులు, ప్రజలు సహకరించాలని కోరారు.

# దేశ స్వాతంత్ర్య పోరాటంలో భగత్ సింగ్ ఒక తిరుగుబాటు

## రాయబండి పాండురంగ చారి



**మహేశ్వరం, మార్చి 23 (జనంసాక్షి) :** నూనుగు మీసాల నూతన యవ్వనంలోనే దేశ స్వాతంత్రం కోసం ఉరికొయ్యను ముద్దాడిన భగత్ సింగ్ సుక్ దేవ్ రాజ్ గుర్ లని వర్కర్స్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రాయబండి పాండురంగచారి కొనియాడారు. శనివారం రోజున భగత్ సింగ్ 93వ వర్ధంతి సందర్భంగా కొత్తపేట తెలంగాణ అమరవీరుడు సిరిపురం యాదయ్య చౌరస్తాలో వర్కర్స్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పు యాదయ్య అధ్యక్షతన వారి చిత్రపటానికి రాయబండి పాండురంగా చారి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వర్కర్స్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బి. జంగయ్య ముదిరాజ్, ఎల్బీఎఫ్ రాష్ట్ర కన్వీనర్ అజయ్ కుమార్, రంగారెడ్డి జిల్లా కన్వీనర్ పూజారి శ్రీను, సూర్యాపేట జిల్లా కన్వీనర్ ఎస్ రవికుమార్, రంగారెడ్డి జిల్లా నాయకులు ఎండి ఇస్మాయిల్ దండునిరంజన్, డేరంగుల యాదయ్య, వర్రే ఇస్తారి, మహిళా సమైక్య నాయకురాలు కమలమ్మ ఎల్లమ్మ కోటీశ్వరి లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## భారత విప్లవోద్యమాలకు దిక్సూచిగా భగత్ సింగ్



**జవహర్‌నగర్ (జనంసాక్షి) :** యువత మతోన్మాద శక్తులపై పోరాటం చేయాలని, బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేసిన భగత్ సింగ్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలని బీకేఎంయూ మేడ్చల్ జిల్లా కార్యదర్శి తోటపల్లి శంకర్ పిలుపునిచ్చారు. శనివారం జవహర్ నగర్ కార్పొరేషన్‌లోని సీపీఐ పార్టీ కార్యాలయం నందు భగత్ సింగ్ 93వ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు యాదగిరి, రాజేశ్వరి, లక్ష్మణ్, ఎల్లయ్య, నర్సింహా, అశోకాచారి, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ స్ఫూర్తి నేటితరం విద్యార్థి యువతకు ఆదర్శం




**శంషాబాద్ (జనంసాక్షి) :** ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ప్రణయ్ ఆధ్వర్యంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో భగత్ సింగ్ 93వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు ప్రసాద్ చారి, కౌశిక్, వంశీ, తరుణ్, శివ, వేణు, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## ఘనంగా భగత్ సింగ్ వర్ధంతి వేడుకలు



**అల్వాల్, మార్చి 23 (జనంసాక్షి) :** అల్వాల్ పట్టణ కేంద్రంలోని తెలంగాణ జన సమితి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నాయకుల ఆధ్వర్యంలో భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి ఏర్పుల దయాకర్, మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షులు రెడ్డిపల్లి శ్రీనివాస్, నాయకులు విష్ణుమూర్తి, ప్రభు నాథ్, సుధాకర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.



**కాప్రా, మార్చ్ 23 (జనంసాక్షి) :** కాప్రా గాంధీనగర్ కమ్యూనిటీ హాల్‌లో దేశ స్వాతంత్ర్యం కోసం అలుపెరుగని పోరాటం చేసి ప్రాణాలను సైతం తృణప్రాయంగా అర్పించి, ఉరికంబంపై కూడా ఇంక్విలాబ్ జిందాబాద్ అని గర్జించిన విప్లవ వీరులు భగత్ సింగ్, సుఖ్ దేవ్, రాజ్‌గురుల వర్ధంతి సందర్భంగా శనివారం కాప్రా గాంధీనగర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి గాంధీనగర్ యూత్ అసోసియేషన్ ముఖ్య సభ్యులు జి హరిబాబు, జి శ్రీకాంత్, లోక్ సత్తా నాయకులు బి శివరామ కృష్ణ, గాంధీనగర్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు జి సత్యనారాయణ మాట్లాడారు. గాంధీనగర్ యూత్ అసోసియేషన్ ప్రతినిధులు-కాంగ్రెస్ నాయకులు జి బాలయ్య, జి రాంచందర్, బి రాకేష్, రాజశేకర్, శేషుబాబు, అయ్యప్ప పాల్గొని భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

## భగత్ సింగ్ ఆశయాలను సాధిస్తాం

### ఆర్.ఎస్.యు రాష్ట్ర అధ్యక్షుడు భీమరాజు



**కొడంగల్ (జనంసాక్షి) :** రెవల్యూషనరీ స్టూడెంట్స్ యూనియన్ ఆర్ఎస్యు ఆధ్వర్యంలో శనివారం కొడంగల్ పట్టణంలో కేంద్రం ఆర్.ఎస్.యు కార్యాలయంలో భగత్‌సింగ్ 93 వర్ధంతి సందర్భంగా భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు భీమరాజు, మండలంలోని వివిధ గ్రామాల అధ్యక్ష ఉపాధ్యక్షులు వెంకటేష్ భరత్ విక్కీ, అర్.ఎస్.యు విద్యార్థి నాయకులు భూమిక ప్రమీల అనురాధ భావన అనూష అనూష శ్వేత రమ్య కావేరి పాల్గొన్నారు.

## భగత్ సింగ్ త్యాగం స్ఫూర్తిదాయకం

**కొడంగల్ మార్చి23(జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర రైతు



సంఘం జిల్లా కార్యదర్శి గంటి సురేష్ కుమార్ కొడంగల్ నియోజకవర్గ కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో భగత్ సింగ్, రాజ్ గురు, సుకుదేవుల వర్ధంతి సందర్భంగా చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బాబ్యా నాయక్, లోకేష్, పాండ్యా నాయక్, చందర్, ఠాక్రియ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్ల భగత్ సింగ్ కాలనీలో..



**చేవెళ్ల మార్చి 23(జనంసాక్షి)** యువత భగత్ సింగ్ స్ఫూర్తితో ఉద్యమించాలని బిజెపి మండల ప్రధాన కార్యదర్శి అత్తెల్లి అనంతరెడ్డి అన్నారు. చేవెళ్ల మండల కేంద్రంలో భగత్ సింగ్ కాలనీలో నవ యువ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు సాయికుమార్ ఆధ్వర్యంలో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 93వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి అత్తిలి అనంతరెడ్డి చేవెళ్ల ఎంపీటీసీ గుండాల రాములు పాల్గొని భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో చేవెళ్ల గ్రామ కమిటీ ఉపాధ్యక్షులు బ్యాగరి శ్రీను, నవయువ అసోసియేషన్ ఉప అధ్యక్షుడు శివశంకర్, కృష్ణ నాయక్, ట్రెజరీ మల్లేష్, జనరల్ సెక్రెటరీ రామకృష్ణ, రాజు, సత్యనారాయణ, వెంకటేష్, కుమార్, ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా సిపిఎం ధర్నా



**రాజేంద్రనగర్, మార్చి 23 (జనం సాక్షి) :** మార్చి 23న కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా సిపిఎం ఆధ్వర్యంలో అప్ప చౌరస్తా గండిపేట మండలం పట్టణంలో శనివారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి. జగదీష్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వ నిరంకుశ ధోరణి తీవ్రంగా ఖండించారు. స్వచ్ఛందంగా పనిచేసే సంస్థలైన ఈ డి, ఐటి ,సి బి ఐ లను తమ జేబు సంస్థలుగా బిజెపి ప్రభుత్వం వాడుకుంటుందని అన్నారు. బిజెపి అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో చట్ట ఉల్లంఘనలు జరుగుతున్న పట్టించుకోకుండా బిజెపి ఏ తర రాష్ట్రాల్లో మాత్రం కక్షపూరితంగా వ్యవహరిస్తూ ప్రతిపక్ష పార్టీల నాయకులను భయభ్రాంతులకు గురి చేస్తున్నదని విమర్శించారు. ఇందులో భాగంగా ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్, తెలంగాణ ఎమ్మెల్సీ కవితలను అరెస్టుల పర్వం కొనసాగించిందని విమర్శించారు. దీనికి వ్యతిరేకంగా ప్రజలందరూ ఆలోచించి బిజెపిని ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ గండిపేట మండల కన్వీనర్ జాజాల రుద్రకుమార్, ప్రవీణ్ కుమార్ .అనిల్. సునీల్. చారి. రవి .రాజు గౌడ్ .వెంకటయ్య పాల్గొన్నారు.

## రైలు ప్రమాదంలో పట్టణ వ్యాపారి కనకం శివకుమార్ మృతి



**తాండూరు మార్చి 23(జనంసాక్షి) :** రైలు దిగుతుండగా అదుపు తప్పి కిందపడడంతో ఓ వ్యాపారి మృతి చెందారు. ఈ ఘటన తాండూరు రైల్వే స్టేషన్ పరిధిలో శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. స్థానికుల వివరాలిలా ప్రకారం... తాండూరు మున్సిపల్ పరిధి పాత తాండూరుకు చెందిన కనకం శివకుమార్(45) పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో అన్నదాత ఫర్టిలైజర్ షాపు నిర్వహిస్తున్నారు. శుక్రవారం రాత్రి తాండూరులో ముంబై ఎక్స్‌ప్రెస్ రైలు దిగుతుండగా ప్రమాదవశాత్తు అదుపుతప్పి రైలుకింద పడిపోయాడు. దీంతో అతని తల, శరీరం రెండు భాగాలుగా చీలిపోయి అక్కడికక్కడే మృతి చెందాడు. గమనించిన స్థానికులు, రైల్వే అధికారులకలు వివరాలను సేకరించి శివకుమార్‌గా గుర్తించారు. దీంతో ఈ సంఘటన కుటుంబంలో విషాదం నింపింది. పలువురు వ్యాపారులు విచారం వ్యక్తం చేశారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని పట్టణంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి మార్చురికి తరలించారు.

## శ్రీహరిహర క్షేత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో ఘనంగా మహా సుదర్శన హోమం



**ఎల్బీనగర్, మార్చి 23 (జనంసాక్షి) :** ఎల్బీనగర్ నియోజకవర్గం హస్తినాపురం డివిజన్ పరిధిలో డిఫెన్స్ కాలనీ నందు శ్రీ హరి హర క్షేత్ర అయ్యప్ప స్వామి దేవాలయం వార్షిక బ్రహ్మోత్సవాలు సందర్భంగా నాలుగవ రోజు శనివారం ఉదయం మహా సుదర్శన హోమం కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బిజెపి చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి ఆలయ చైర్మన్ వంగ చంద్రారెడ్డి పాల్గొన్నారు. శ్రీ జగద్గురువులు శ్రీ హంపీ విరూపాక్ష విద్యారణ్య భారతి మహాసంస్థాన పరిపాలిత వారి అనుగ్రహంతో, బ్రహ్మశ్రీ కొడకండ్ల శ్రీరామశరన్ శర్మ గురుజీ (టివి. 5) హిందూధర్మం జ్యోతిష్యులు, చాముండేశ్వరి గురుదత్తపీఠం వ్యవస్థాపకులు, మైసూర్ దత్తపీఠం ఆస్థాన విద్వాంసులు ఆచార్యబ్రహ్మత్వంలో, శ్రీ రమణ గురుస్వామి, రాజేష్ పాండ్ పర్యవేక్షణలో పూజాకార్యక్రమాలు జరిగాయి. శ్రీ హరి హర క్షేత్ర అయ్యప్ప స్వామి వారి దేవలయ వ్యవస్థాపకులు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బిజెపి చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి దేవాలయ ధర్మకర్తల సమక్షంలో పెద్ద ఎత్తున నిర్వహించడం జరుగుతాఉన్నవి. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన కార్యదర్శి గడ్డం మంగారెడ్డి, ఆలయ డైరెక్టర్లు సద్ది సందీప్ రెడ్డి, లంకల రమేష్ రెడ్డి, లింగాల దశరథ గౌడ్, విజ్జేశ్వర్ రెడ్డి, అంజయ్య గుప్తా, సుంకరి రమేష్ గౌడ్, నిర్మలేష్ గుప్తా, హరి కృష్ణ గుప్తా, మణిపాల్ రెడ్డి, మల్లికార్జున్ గుప్తా, సూర్య ప్రకాష్ గుప్తా, కేశవరెడ్డి, బిక్షపతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# లింక్ రోడ్డు పునరుద్ధరణ

## సహకరించిన అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు

**రాజేంద్రనగర్ ,మార్చి 23(జనం సాక్షి)** గండిపేట మండల పరిధిలోని బైరాగిగూడ మంచిరేవుల గ్రామాల మధ్య ఉన్న లింక్ రోడ్డు పునరుద్ధరణకు మద్దతుగా నిలిచిన అధికారులు, ప్రజా ప్రతినిధులకు కాలనీ సంఘాల ప్రతినిధులు ధన్యవాదాలు తెలియజేశారు. శనివారం బైరాగిగూడలో ని శివపురి కాలనీలో సమావేశం ఏర్పాటు చేసి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, ఆర్డీఓ, తహసీల్దార్, నార్సింగి మున్సిపల్ కమీషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి, అన్ని పార్టీల నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా కాలనీ సంఘాల ప్రతినిధులు వెంకటేశ్వర్రెడ్డి, నాగార్జున రెడ్డి, శ్రీనివాస్, ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ తాతల కాలం నుంచి బైరాగిగూడ మంచిరేవుల మధ్యన లింక్ రోడ్డు ఉందని, దీన్ని ఆర్మీ అధికారులు కూడా అంగీకరిస్తున్నారని తెలిపారు. ఇటీవల ఓ ప్రైవేటు వెంచర్కు చెందిన వారు ఈ లింక్ రోడ్డును మూసి వేయడం జరిగిందని, దీంతో బైరాగిగూడ, గంధంగూడ, హైదర్ షా కోట్ గ్రామాలకు చెందిన కాలనీల ప్రజలు నార్సింగి, గచ్చిబౌలి, మాదాపూర్, హైటెక్ సిటీలకు వెళ్లే



ఉద్యోగులు, పాఠశాల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని అన్నారు. కేవలం మూడు రోజులు ఈ రోడ్డు మూత పడడం వలన మా కాలనీలలోని ఉద్యోగులు, విద్యార్థులు 8. కిలోమీటర్ల చుట్టూ తిరుగాల్సి వచ్చిందని తెలిపారు. బైరాగిగూడ మంచిరేవుల లింక్ రోడ్డును పునరుద్దరించాలని అన్ని పార్టీల నాయకులు, కాలనీ సంఘాల ప్రతినిధులమంతా కలిసి ధర్నా చేస్తే నార్సింగి మున్సిపల్ కమీషనర్ ప్రవీణ్ కుమార్రెడ్డి వచ్చి తహసీల్దార్, నార్సింగి మున్సిపల్ కమీషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి, అన్ని పార్టీల నాయకులకు ప్రత్యేక ధన్యావాదాలు తెలిపారు. ఈ సందర్భంగా కాలనీ సంఘాల ప్రతినిధులు వెంకటేశ్వర్రెడ్డి, నాగార్జున రెడ్డి, శ్రీనివాస్, ప్రేమ్ కుమార్లు మాట్లాడుతూ తాతల కాలం నుంచి బైరాగిగూడ మంచిరేవుల మధ్యన లింక్ రోడ్డు ఉందని, దీన్ని ఆర్మీ అధికారులు కూడా అంగీకరిస్తున్నారని తెలిపారు. ఇటీవల ఓ ప్రైవేటు వెంచర్కు చెందిన వారు ఈ లింక్ రోడ్డును మూసి వేయడం ఆ జరిగిందని, దీంతో బైరాగిగూడ, గంధంగూడ, హైదరాకోట్ గ్రామాలకు చెందిన కాలనీల ప్రజలు నార్సింగి, గచ్చిబౌలి, మాదాపూర్, హైటెక్సటీలకు వెళ్లే ఉద్యోగులు, పాఠశాల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని అన్నారు.

నార్సింగి మున్సిపల్ కమీషనర్ ప్రవీణ్ కుమార్రెడ్డి వచ్చి మా సమస్యను అడిగి తెలుసుకున్నారన్నారు. మేము ధర్నా చేసిన కేవలం 24.గంటల సమయంలోనే మూసివేసిన రోడ్డును తిరిగి రాకపోకలు సాగించేందుకు తెరిపించారని, దీంతో మాకు 8. కిలోమీటర్ల దూరం తగ్గి సౌకర్యవంతంగా మారిందని సంతోషంను వ్యక్తం చేశారు. ఈ ఈ కార్యక్రమంలో వివిధ కాలనీల ప్రతినిధులు రమేష్, పింటుఘోష్, వినయ్, ప్రభాకర్ పాల్గొన్నారు.

# బిఎల్ఆర్‌ను గెలిపించినట్లు ఆర్ఎల్ఆర్‌ను గెలిపిస్తాం

## కనకరాజు గౌడ్



**కాప్రా, మార్చి 23 (జనంసాక్షి) :** ఉప్పల్ నియోజకవర్గం నాచారం లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఉప్పల్ నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తల ఆత్మీయ సమావేశానికి తెలంగాణ ఉద్యమకారుడు సీనియర్ బిఆర్ఎస్ పార్టీ నాయకుడు కనకరాజు గౌడ్ ఆధ్వర్యంలో కాప్రా, డాక్టర్ ఏ ఎస్ రావు నగర్, చర్లపల్లి డివిజన్ల కార్యకర్తలు భారీ సంఖ్యలో బయలుదేరి వెళ్లి పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా కనకరాజు గౌడ్ మాట్లాడుతూ.. ఉప్పల్ అసెంబ్లీ నియోజకవర్గంలో బండారి లక్ష్మారెడ్డి ని గెలిపించినట్లుగానే మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ని గెలిపించుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి, చర్లపల్లి డివిజన్ అధ్యక్షుడు దప్పు గిరిబాబు, నాయకులు మహేష్ గౌడ్, రాఘవరెడ్డి, మహిపాల్ రెడ్డి ఉద్యమ నాయకులు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు, మహిళ నాయకురాల్లు, విద్యార్థి నాయకులు, యువజన నాయకులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్‌ల స్ఫూర్తితో సమాజంలోని అసమానతలపై పోరాడాలి

**ఎస్ఎఫ్ఐ మేడ్చల్ జిల్లా జిల్లా ప్రధాన కార్యదర్శి రాథోడ్ సంతోష్**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మార్చి 23 (జనంసాక్షి) :** మతోన్మాదానికి వ్యతిరేకంగా శాస్త్రీయ విద్యా, ఉపాధికై విద్యార్థి, యువజన పోరాడాలి, అన్ని ఎస్ఎఫ్ఐ మేడ్చల్ జిల్లా జిల్లా ప్రధాన కార్యదర్శి రాథోడ్ సంతోష్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. షాహీద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ 93వ వర్ధంతి సందర్భంగా భారత విద్యార్థి ఫెడరేషన్ మేడ్చల్ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు సిహెచ్ కృష్ణారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి రాథోడ్ సంతోష్ లు మాట్లాడుతూ.. 23 ఏళ్ల వయసులోనే బ్రిటీష్ సామ్రాజ్యవాదుల దాస్య






శృంఖలాల నుండి భారతదేశం విముక్తి కోసం చిరునవ్వుతో ఉరికంబాన్ని ముద్దాడిన యువకిశోరాలు భగత్ సింగ్, రాజగురు, సుఖదేవ్ లు వారి పోరాట చరిత్రను కనుమరుగు చేసి, మతం పేరుతో ప్రజలను విడగొట్టి రాజకీయ అధికారాన్ని కొనసాగించాలని చూస్తున్న బీజేపీని గద్దె దింపడమే భగత్ సింగ్, రాజ గురు, సుఖ దేవ్ లకు అర్పించే నిజమైన నివాళి అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు అరుణ్, వంశి, జిల్లా కమిటీ సభ్యులు భగత్, నాయకులు రమ్య, ఐశ్వర్య, ధనుష్, శ్రీవాణి, సమత, కృష్ణవేణి, శ్రీనిధి, కీర్తన, రేణుక, వాసు, అజయ్, శ్రీకాంత్, ప్రణయ్, రాజేష్ పాల్గొన్నారు.

# కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం నూతన కార్యవర్గం



**మొయినాబాద్ మార్చ్ 23 (జనంసాక్షి):** మండల పరిధిలోని చిలుకూరు గ్రామంలో కల్లుగీత పారిశ్రామిక సహకార సంగం నూతన కమిటీ కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎన్నికల సీనియర్ అధికారి ఎండి రహీముద్దిన్ ఇన్స్పెక్టర్ నూతన కార్యవర్గ సభ్యులని ఎన్నుకున్నారు గౌడ సంఘ అధ్యక్షునిగా సుభాష్ గౌడ్ , వైస్ ప్రెసిడెంట్ కృష్ణ గౌడ్, డైరెక్టర్ విట్టల్ గౌడ్, డైరెక్టర్ పండు గౌడ్, డైరెక్టర్ వెంకటేష్ గౌడ్ చిలుకూరు సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# సందడిగా.. ది లిటిల్ టైటాన్స్ గ్రాడ్యుయేషన్ డే..

**కాప్రా,మార్చి 23 (జనంసాక్షి) :** ఏఎస్ రావు నగర్ డివిజన్ సౌత్ కమలానగర్లోని ది లిటిల్ టైటాన్స్ ప్లే స్కూల్ వార్షికోత్సవ వేడుకలు సందడిగా జరిగాయి. శనివారం అనుపురం కమ్యూనిటీ హాల్ లో టైటాన్స్ డే పేరుతో నిర్వహించిన ఈ వేడుకల్లో.. ఐఏఎస్ అధికారి కృష్ణ భాస్కర్, మాజీ ఆర్.బి.ఐ డీజీఎం గంటి హనుమంతరావు, సముద్రాల రేవతి వేణుగోపాల చారి లు ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. విద్యార్థులకు చిన్ననాటి నుంచి క్రమశిక్షణ మంచి విద్యాబుద్ధులు నేర్పించి భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాలన్నారు. సామాజిక స్పృహ తెలిసేలా అన్ని విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో అత్యధిక మార్కులు సాధించాలని పోటీ పెరిగిందని, అలా కాకుండా ప్రతి సబ్జెక్టులో, ప్రతి అంశాన్ని అవగాహన పెంచుకున్నప్పుడే విద్యార్థులు రాణిస్తారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే పురస్కరించుకొని పట్టాలను అందజేశారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక నృత్య






ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. ఇక సేవ్ ద ఎర్త్, ఉమ్మడి కుటుంబాల జీవన విధానం, ఆరోగ్య సంరక్షణపై చేసిన ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో ది లిటిల్ టైటాన్స్ ప్లే స్కూల్ చైర్మన్ శ్రీ హర్ష గంటి, డైరెక్టర్ సింధు కృష్ణ, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, స్థానిక నాయకులు కాసం మహిపాల్ రెడ్డి, కుమారస్వామి, ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# నూతన జాతీయ విద్యా విధానం రద్దుకై పోరాడాలి

## పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి కే.రాజేష్,సిపిఎం పార్టీ చేవెళ్ల నియోజకవర్గం ఇన్చార్జ్ అల్లి దేవేందర్

**చేవెళ్ల, మార్చి 23(జనంసాక్షి) :** భగత్ సింగ్ పోరాట స్ఫూర్తితో నూతన విద్యా విధానం 2020 రద్దుకై పోరాడాలని పిడి ఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి కే రాజేష్



సిపిఎం పార్టీ చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జ్ అల్లి దేవేందర్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. భగత్ సింగ్ 93 వర్ధంతి సందర్భంగా చేవెళ్ల మండల కేంద్రంలోని భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భగత్ సింగ్ పోరాట స్ఫూర్తి విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలి అన్నారు. శాస్త్రీయంగా ఉన్నటువంటి పాఠ్యాంశాలను తొలగించి అశాస్త్రీయమైన పాఠ్యాంశాలను పుస్తకాలలో చేరుస్తున్నారని అన్నారు. భగత్ సింగ్ చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలని అదేవిధంగా నూతన జాతీయ విద్యా విధానం 2020 రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు నాయకులు బొజ్జి శ్రీకాంత్, న్యాలట అశోక్, కిరణ్, నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.